క్లుప్తంగా

ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు



నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) జిల్లా నాయకులు శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని శనివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రమణ్‌రెడ్డి, ప్రశాంత్, భూపతి ప్రభు, శ్రీనివాస్‌రావు, భాస్కర్, తహసీల్దార్లు నరేశ్, వినయ్‌సాగర్, శశి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జిల్లా కేంద్రంలో శనివారం కలిశారు.నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, ఎర్రన్న, సంతోష్, సామేల్, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, సంతోష్‌నాయక్, భూపతినాయక్, తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లికి చెందిన సత్యవ్వ కుటుంబ సభ్యులకు రూ. ఐదు లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం అందజేశారు. సత్యవ్వ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జీవన్‌నాయక్, సంతోష్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత



నిజామాబాద్‌అర్బన్: టీఎన్జీవోస్ నాయకులు శనివారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. అనంతరం టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, శేఖర్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



ధర్పల్లి: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సిరిసిల్లలో ధర్పల్లి మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి, ఇందల్వాయి మాజీ ఎంపీపీ రమేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కర్క గణేశ్, నసీర్, నాగేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, తరుణ్, అఖిల్,ఆశిష్, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

భజనలతో నిరసన



నిజామాబాద్‌అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె 29వ రోజుకు చేరింది. శనివారం ధర్నా చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ముందు భజన చేశారు. పాటలు పాడుతూ నిరసన తెలిపారు. తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: మైనారిటీ అభ్యర్థులకు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి శనివారం పేర్కొన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు.ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సిలకు చెందిన అభ్యర్థులు ఈనెల 16 లోపు పూర్తి చేసిన దరఖాస్తులను మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు 9700351786 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నత్త నడకన ఎల్‌ఆర్‌ఎస్

- సిబ్బంది లేమితో సర్వేలో తీవ్ర జాప్యం
- కార్పొరేషన్ చుట్టూ చక్కర్లు కొడుతున్న దరఖాస్తుదారులు

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న లాండ్ రెగ్యులేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) నత్తనడకన సాగుతోంది. లే ఔట్ లేకుండా ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు నాటి ప్రభుత్వం 2016లో ఈ స్కీంను ప్రవేశపెట్టింది. దీంతో నగరంలోని పలువురు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుందామని వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. తొలుత రుసుము రూ.10 వేలుగా నిర్ణయించారు. తర్వాత ప్రభుత్వం 2018లో మరోసారి అవకాశం కల్పించింది. దరఖాస్తుదారులకు ఈ సారి కేవలం రూ.వెయ్యి మాత్రమే రుసుము నిర్ణయించింది. దీంతో 50 వేల మందికి పైగా నగరవాసులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే సరైన విధి విధానాలు రూపొందించకపోవడంతో సర్వేను పకడ్బందీగా నిర్వహించలేకపోయారు.

33,684 దరఖాస్తులు

ఎల్‌ఆర్‌ఎస్ స్కీం కింద కార్పొరేషన్ పరిధిలో మొత్తం 33,684 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు 18,210 దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి నివేదికలను సిద్ధం చేశారు. సర్వే ప్రస్తుతం కొనసాగుతూనే ఉంది.

తిరస్కరణకు కారణాలివే..

ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తుచేసుకున్న వారిలో కొందరివి తిరస్కరణకు గురయ్యాయి.దీనికి అధికారులు తెలిపిన కారణాలు ఇవి. సరైన డాక్యుమెంట్లు లేకపోవడం, ప్లాట్ నాళాలు,మోరీల పక్కనే ఉండటం, ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు ఉండటం, కోర్టు కేసుల్లో ఉన్న భూములు,మాస్టర్ ప్లాన్‌లోకి వచ్చే భూ ములు,పార్కు స్థలాలు,సరైన ఫీజు చెల్లించని దర ఖాస్తుదారులు ఇలా పైన తెలిపిన కారణాలతో చాలా మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

అధికారుల కాలయాపన

ఎల్‌ఆర్‌ఎస్ స్కీం సర్వేను అధికారులు కొన్నేళ్లుగా చేస్తూనే ఉన్నారు. 33,684 దరఖాస్తులు సర్వే చేసేందుకు అధికారులు తీవ్ర కాలయాపన చేస్తున్నారు. తొందరగా పూర్తిచేయ డం లేదు. అందుకు కారణం అధికారులు, సిబ్బంది లేదన్న సాకు చెబుతూ వస్తున్నారు. సర్వే ఎప్పుడు పూర్తవుతోందనని నగరవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. అతి తక్కువ మంది సిబ్బందితోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కేవలం ఇద్దరు టీపీవోలతోనే కార్పొరేషన్‌ను నెట్టుకొస్తున్నారు. ఇద్దరు టీపీవోలులో ఒకరు ఈనెలలో పదవీవిరమణ పొందనున్నారు. మరో టీపీవో 4రోజులు మెట్‌పల్లిలో, 2 రోజులు నిజామాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అది కూడా కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని పలువురు వాపోతున్నారు.



మున్సిపల్ కార్యాలయం

పరిస్థితి అధ్వానం..

ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ కోసం ముందుగా దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2016లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వడం లేదు. వారి దరఖాస్తు క్రమబద్ధీకరించారో లేదో అధికారులు చెప్పడం లేదు. నగరానికి చెందిన మెట్టు శ్రీనివాస్ రెండేళ్లుగా బల్దియా చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఆయనకు సరైన సమాధానం ఇవ్వడం లేదని వాపోతున్నారు. 2016లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న దరఖాస్తుదారుల పేర్లు, వివరాలు, అనుమతి పొందినవారి వివరాలు, రిజెక్టు అయిన దరఖాస్తుదారుల వివరాలు కూడా అధికారుల వద్ద లేవు. 2016లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఇప్పటికీ కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్నారు. వారికి సరైన సమాధానం చెప్పడం లేదు.

రెండేళ్ల నుంచి తిరుగుతున్నా..

ఎల్‌ఆర్‌ఎస్ స్కీంలో 2016లో దరఖాస్తు చేసుకున్నాను. రూ.10 వేల ఫీజు చెల్లించాను. నాటి బిల్ కలెక్టర్ నాకు ఫోన్‌చేసి రూ.10 వేలు డిమాండ్ చేశాడు. నేను ఇవ్వనని చెప్పాను. నా ఫైల్ ఇప్పటికీ కదలడం లేదు. నాలాంటి వారు చాలా మంది ఉన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

– మెట్టు శ్రీనివాస్, వ్యాపారి

డబ్బులడిగితే ఫిర్యాదు చేయండి



ఎల్‌ఆర్‌ఎస్ సర్వే కొనసాగుతోంది. ఇబ్బంది లేకపోవడంతో సర్వేలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవం. ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఎవరూ డబ్బులు ఇవ్వవద్దు. ఎవరైనా డబ్బులు అడిగితే నాకే ఫిర్యాదుచేయండి.

– దిలీప్‌కుమార్, కమిషనర్

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం



మానవహారం నిర్వహిస్తున్న హమాలీలు

సుభాష్‌నగర్: సివిల్ సప్లయీస్ హమాలీలు, స్వీపర్లకు పెరిగిన రేట్ల జీవోతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వై ఓమయ్య అన్నారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ హమాలీలు, స్వీపర్ల సమ్మెలో భాగంగా నాల్గో రోజైన శనివారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ.. కార్మికులు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అధికారులు ఓ వైపు జీవో వస్తుందని చెబుతూనే మరోవైపు దొడ్డిదారిన బియ్యం సరఫరా చేయడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ఎలాంటి సమాచారం లేకుండా బియ్యం బయటకు పోయినట్లు కార్మికుల ద్వారా తెలిసిందన్నారు. బియ్యం తరలించిన వారిపై కార్పొరేషన్ అధికారులు, విజిలెన్స్, పోలీసులు దర్యాప్తు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి నర్సింగరావు, ఉపాధ్యక్షుడు చక్రపాణి, కార్యదర్శి పిన్నెల హన్మాండ్లు, యూనియన్ నాయకులు ఎన్ దేవేందర్, బాబర్, మోహన్, నాగనాథ్, కై సర్, సాయి, హైమద్, కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్/ డిచ్‌పల్లి: పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కిషన్, అంకం నరేశ్, నాయకులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బత్తుల వెంకట్రామ్ యాదవ్, పులిపాక రాజేశ్, రామానుజాచారి, భీంరాజ సంతోష్, మధుసూదనచారి, ఆనంద్, శ్రీనివాస్, స్వామి, రవి, గణేశ్, రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



సిబ్బందిని సన్మానిస్తున్న డీసీపీ

ఖలీల్‌వాడి: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని అదనపు డీసీపీ(అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. శనివారం పోలీస్ శాఖలో ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైలు, హోంగార్డును డీసీపీ తన కార్యాలయంలో సన్మానించారు. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎస్బీ ఏసీపీ శ్రీనివాస్‌రావు, పోలీస్ కార్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, బషీర్, ఎస్బీ సీఐ శ్రీశైలం, రిజర్వ్ సీఐ శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా స్వాధీనం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలో ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, సిబ్బంది గాలిపటాల దుకాణాలపై శనివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో రూ. 20 వేలు విలువ చేసే చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం వాటిని విక్రయిస్తున్న వారిని టూటౌన్ ఎస్సైకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: బాపూజీ వచనలయం ప్రతినిధులు శనివారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బాపూజీ వచనాలయ కమిటీ అధ్యక్షుడు భక్తవత్సలం మాట్లాడుతూ.. బాపూజీ వచనాలయాన్ని సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, మీసాల సుధాకర్, దాస్, సాంబయ్య, ప్రతాప్ రుద్ర, కోవూరు జగన్, ఆమందు విజయ్, ఆరెట్టి లక్ష్మీనారాయణ, పాటి అనిల్‌రెడ్డి, గోవింద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

నిజామాబాద్ రూరల్: పదోతరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని డీసీఈబీ కార్యదర్శి సీతయ్య అన్నారు. శనివారం మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి గత సంవత్సర ఫలితాలను తెలుసుకున్నారు. సమావేశంలో హెచ్‌ఎం బి అమర్‌నాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కళాశాలలో ముగ్గుల పోటీలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలో గిరిరాజ్ కళాశాలలో శనివారం జీఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సంబురాలను పురస్కరించుకొని పోటిలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

నిజామాబాద్ రూరల్: దేశంలో, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శనివారం పేర్కొన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రస్తుత నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారని గుర్తు చేశారు.

కొనసాగుతున్న సమ్మె

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగవ రోజుకు చేరుకుంది. హమాలీలు అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. నాయకులు ఓమయ్య, మోహన్, గౌస్, దిలీప్, జాకీర్, బాలాజీ, నాగనాథ్, మనోహర్, లక్ష్మణ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీ

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



అంధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

నిజామాబాద్‌నాగారం: అంధులకు అక్షర జ్ఞానం అందించేందుకు ప్రత్యేకంగా లిపి కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా సంకల్పం గట్టిగా ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రసూల్‌బీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, స్నేహ సొసైటీ స్కూల్ సెక్రటరీ సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌కు చెందిన జాతీయ స్థాయి క్రీడాకారులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవల జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన ఎనిమిది మంది క్రీడాకారులు ఎమ్మెల్యేను జిల్లా కేంద్రంలో శనివారం కలిశారు. వారికి ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, పీడీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పురుషోత్తంరెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, గంగారెడ్డి, రాజేశ్‌రెడ్డి, వీడీసీ సభ్యులు ధను, ప్రసాద్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ జిల్లాకు గర్వ కారణం

సిరికొండ: ఆర్చరీలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించిన రాహుల్ జిల్లాకు గర్వ కారణమని ఎమ్మెల్యే భూపతిరెడ్డి కొనియాడారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన తాళ్ల రామడుగు యువకుడు బాకారం రాహుల్‌ను ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో శనివారం అభినందించారు. గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, బాకారం రవి, ఎర్రన్న, ఉమ్మాజీ నరేశ్, సంతోష్‌నాయక్, సంతోష్, ఆసిఫ్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి హెచ్‌ఎంపై విచారణ

నిజామాబాద్‌అర్బన్: ధర్పల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎంపై తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల ఫిర్యాదులు కలకలం రేపాయి. దీంతో ఆర్జేడీ విచారణ చేయించడం శనివారం విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది. పాఠశాలను తనిఖీ చేసిన సమయంలో స్టాక్ రూమ్‌లో ఏడు క్వింటాళ్లు, లైబ్రరీ, పక్క గదిలో ఉన్న అదనపు బియ్యానికి ఆధారాలు లేనట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అలాగే పాఠశాల రికార్డు అసిస్టెంట్ వద్ద నెలకు రూ. మూడు వేలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలకు మంజూరైన నిధులను ఐదు శాతం కూడా ఖర్చు చేయలేదని పలు ఆరోపణలు ఉన్నాయి. కాగా రూరల్ ఎంఈవో సేవ్లా విచారణ చేసి నివేదికను జిల్లా అధికారులకు పంపించారు. అనపంతరం ఆర్జేడీకి విచారణ పంపిస్తాయని జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. ఈ విషయమై సంబంధిత పాఠశాల హెచ్‌ఎంను వివరణ కోసం సంప్రదించగా ఆమె స్పందించలేదు.

దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో హాస్పిటల్స్ మాఫియా దిష్టిబొమ్మను ప్రైవేట్ హాస్పిటల్ బాధితుల సమితి సభ్యులు శనివారం దహనం చేశారు. నగరంలో కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్, మెడికల్ ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిల్లి శ్రీకాంత్, హన్మాండ్లు, రాజు, గణేశ్, అజిగిరి రాకేష్, నల్ల నవీన్, సాయికుమార్, చంటి, సతీశ్, నవీన్, మధు, ప్రశాంత్, సుజిత్, కళ్యాణ్, కష్ణ, ప్రసాద్, అక్షయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా గణేశ్‌యాదవ్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల యశ్వంత్‌రాజ్‌యాదవ్ చేతుల మీదుగా గణేశ్‌కు శనివారం నియామకపత్రం అందజేశారు. జిల్లాలో యాదవుల సమస్యలపై పోరాటాలకు, యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	73,815		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్క్స్(తెలుగు)-10.25,1.20, 10.30 మార్కో(తెలుగు)-4.15 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-1.20 పుష్ప-2(తెలుగు)-3.50 మార్కో(తెలుగు)-7.45,10.35
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30 పుష్ప-2(తెలుగు)-1.10, 9.55

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.20,2.45 మార్కో(తెలుగు)-7.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	మార్కో(తెలుగు)- 11.05 పుష్ప-2(హిందీ)-2.10 పుష్ప-2(తెలుగు)-6.15 బేబిజాన్(హిందీ)-10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55 క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00 మార్కో(తెలుగు)-1.55, 10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మ్యాక్స్(తెలుగు)-2.00,9.00 క్రావెన్ ది హంటర్- 11.00,6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)

సంక్షిప్తం

ఎంజేపీ పాఠశాల హెచ్‌ఎంగా మురళి

మోపాల్: మండలంలోని కంజర్ మహాత్మా జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా వేముల మురళి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కె సత్యనాథ్‌రెడ్డి ఆర్‌సీవోగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు తీసుకున్న మురళికి పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే బీసీల అభివృద్ధి

నిజామాబాద్ సిటీ: బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందని, కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు తగిన ప్రాధాన్యం, గుర్తింపు లభిస్తోందని యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల మహేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం రాజకీయ ఎత్తుగడే అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో మాట్లాడని కవిత ఇప్పుడు మాట్లాడటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత బీసీల సంక్షేమానికి రూ.9200 కోట్లు నిధులు కేటాయించారని పేర్కొన్నారు.

పాఠశాల తనిఖీ

సిరికొండ: మండలంలోని రావుట్లలో ప్రభుత్వ పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు శనివారం తనిఖీ చేశారు. రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

హక్కుల కోసం గొంతెత్తిన గౌరైపాటి

నిజామాబాద్ సిటీ: మానవ హక్కుల కోసం, పేద, బడుగు, బలహీనవర్గాలకు బలమైన గొంతుకగా దివంగత గౌరైపాటి మాధవరావు నిలిచారని ఐఎఫ్‌టీయూ నాయకులు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో గౌరైపాటికి కన్నీటి వీడ్కోలు సభ నిర్వహించారు. సాయిబాబా, గంగాధర్, శంకర్, గణేశ్, నర్సింగ్‌రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

ధర్పల్లి: మండలంలో యాసంగి పంటలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్ శనివారం పేర్కొన్నారు. ధర్పల్లి సొసైటీలో 20.25 టన్నులు, హోన్నాజీపేట్ సొసైటీలో 33.30, రామడుగు సొసైటీలో 31.05 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా అవసరం మేరకు యూరియాను కొనుగోలు చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఉదయ్, మాన్‌సింగ్, పార్టీ మండల అధ్యక్షుడు రవి, నర్సారెడ్డి, రాంరెడ్డి, సురేందర్, నర్సారెడ్డి, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రుల అభివృద్ధికి పాటుపడుదాం

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో ఉన్న గంగపుత్రుల సంక్షేమానికి పాటుపడదామని నూతన గంగపుత్రుల సంఘం జిల్లా అధ్యక్షులు తోకల సాయిలు అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో కమిటీ జనరల్ బాడీలో పలు విషయాలపై తీర్మానాలు చేశారు. సమావేశంలో మీసాల రవి, బాలగంగాధర్, దుంపల సుధీర్ కుమార్, శ్రీనివాస్, లింగం, బాలయ్య, పల్లికొండ నర్సయ్య, దుబ్బాక రవి, ఆనంద్, సభ్యులు పాల్గొన్నారు.